క్లుప్తంగా

రక్తదానంతో ప్రాణదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

గూడూరురూరల్: రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.రవిప్రసాద్ అన్నారు. గూడూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.విశ్వక్సేనరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ఎన్.కోటేశ్వరరావు, ఏఓ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు గూడూరులో జగనన్నకు చెబుదాం

గూడూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు గూడూరు పట్టణంలోని డీఎన్ఆర్ కమ్యూనిటీ హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేసేందుకు గొప్ప అవకాశమన్నారు.

భక్తులకు అన్నదానం



ముత్యాలపేటలో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

గూడూరురూరల్: వినాయక చవితి వేడుకల్లో భాగంగా గూడూరు ముత్యాలపేటలో ఏర్పాటు చేసిన వినాయకస్వామి విగ్రహం వద్ద సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. తొలుత గణనాథుడికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిసత్సంగ నిలయం నిర్వాహకులు కోట సునీల్‌కుమార్, చంద్రనీల్ పాల్గొన్నారు. అలాగే పట్టణ సమీపంలోని సుందరయ్య కాలనీ పోలేరమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు మెట్టు విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మెట్టు విద్యార్థులు

చిట్టమూరు: మండలంలోని మెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల పీడీ ధనుంజయ తెలిపారు. తమ పాఠశాలలో చదువుతున్న గౌతం జ్ఞానేశ్వర్‌రెడ్డి, హర్షిత్ జిల్లాస్థాయిలో జరిగిన టేబుల్ టెన్నిస్ అండర్–14 విభాగంలో ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పార్థసారథి, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్ విద్యార్థులను అభినందించారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

గూడూరురూరల్: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన(పీఎంకేవీవై)4.0 ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్యామ్ మోహన్, కళాశాల కోఆర్డినేటర్ దిలీప్‌కుమార్ తెలిపారు. నిరుద్యోగ యువతకు అసోసియేట్ ఎలక్ట్రీషియన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు సంబంధించి ఉచిత శిక్షణను ప్రారంభిస్తున్నామన్నారు. పదో తరగతి ఆపైన చదివి, 15–45 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. వివరాలకు 81435 76866, 89199 25219, 94401 68907 నంబర్లలో సంప్రదించాలన్నారు.

నాడు–నేడు పనుల తనిఖీ



పనులను పరిశీలిస్తున్న ఎంఈఓలు

దొరవారిసత్రం: నేతాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు–నేడు పనులు ఎంఈఓలు మునిశేఖర్, కృష్ణయ్య సోమవారం తనిఖీ చేశారు. ప్రస్తుతం పాఠశాలలో జరుగుతున్న తరగతి గదుల మరమ్మతు, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ వసతి తదితర పనులను ఎంఈఓలు పరిశీలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



వెంకటగిరి రూరల్: లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బంగారుపేటలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్ పి సుబ్బారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీ చెంచయ్య, నేతలు కే మల్లికార్జున్, వీ కృష్ణయ్య, ఏ కాంతారావు, ఎం శ్రీనివాసులు, శివ, నాగరాజు, ప్రసాద్, నరసయ్య పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్

దక్కిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి చిరునామాగా నిలిచారని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలికల్లు దళితవాడ, వీకేవై సముద్రం (కొత్తపల్లె) గ్రామాల్లో గడప గడపకు మన



దక్కిలి: బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి

ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి నాయకులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జీ రాజశేఖర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు డీపీ యాదవ్, వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఘట్టమనేని శ్రీనివాసులు, నాయకులు పీ దశరథరామిరెడ్డి, బీ భాస్కర్‌నాయుడు, డీ రవీంద్రారెడ్డి, ఎం నారాయణరెడ్డి, నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల్లో ఉందాం..ప్రజల కోసం పనిచేద్దాం

సైదాపురం(వెంకటగిరి): నిత్యం ప్రజల్లోనే ఉందాం.. ప్రజల కోసం పనిచేద్దాం..అని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఎన్‌జీఆర్ భవనంలో సోమవారం బాలయపల్లె మండలంలోని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నేదురుమల్లి మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత పటిష్టమైన వ్యవస్థ వైఎస్సార్ సీపీకి ఉందని, సమష్టిగా పనిచేస్తే మళ్లీ సునాయసంగా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జీ భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, నేతలు వీ కార్తీక్‌రెడ్డి, దేవికచౌదరి, వానపార్వతి, ఎం గోపీకృష్ణారెడ్డి, రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలకు వినతి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న మునెయ్య

వెంకటగిరిరూరల్: మున్సిపాలిటీలో అనుమతి లేకుండా పలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, అధికారులు సంబంధిత యజమానులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రజా సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు జీ మునెయ్య కోరారు. అక్రమ కట్టడాలను ఆపివేయాలని సోమవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయాలు విలువ చేసే మున్సిపల్ స్థలాల్లో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. అధికారులు ఆ నిర్మాణాలను అడ్డుకుని, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రఫీ తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకోండి



స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న కౌన్సిలర్ శంకరయ్య

వెంకటగిరిరూరల్: వైఎస్సార్ సీపీ సచివాలయం కన్వీనర్లు, గృహసారథులకు ప్రభుత్వం కల్పిస్తున్న సురక్ష బీమాను అర్హత ఉన్న ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య తెలిపారు. పట్టణంలోని సుదర్శనం నగర్ సచివాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను సత్వర పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జగనన్న సురక్ష బీమాను అర్హత ఉన్న ప్రతి గృహసారథితో నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు శ్రీరామ రమణమ్మ, నాగమణి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి పట్టణానికి చెందిన కొట్టే వెంకటరమణ సిద్ధాంతి దంపతులు రూ.1,00,016 నగదు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని సోమవారం ఈఓ శ్రీనివాసులురెడ్డికి అందజేశారు.

కండలేరులో 12.101 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 12.101 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 845 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 10, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 10, లోలెవల్ స్లూయిస్‌కు 30 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పవిత్రోత్సవాలకు సర్వం సిద్ధం



ముస్తాబైన లక్ష్మీనరసింహస్వామి ఆలయం

రాపూరు: మండలంలోని పెంచలకోనలో ఉన్న పెనుశిల లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న పవిత్రోత్సవాలకు పెంచలకోన క్షేత్రంలో సర్వం సిద్ధం చేసినట్లు ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీవారి అలంకార మండపంలో హోమాలు నిర్వహించేందుకు 5 హోమగుండాలను ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం రాత్రి 7 గంటలకు అంకుర్పాణతో పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

పెళ్లకూరులో స్వచ్ఛతా హి సేవ ప్రతిజ్ఞ



స్వచ్ఛతా హి సేవలో పాల్గొన్న అధికారులు

పెళ్లకూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ సురేష్‌బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేసి, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులను సన్మానించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజారోహణం



ధ్వజారోహణ పూజలు చేస్తున్న అర్చకులు



కొడిముద్ద ప్రసాదం పంపిణీ చేస్తున్న పురోహితులు

చిట్టమూరు: మల్లాం గ్రామంలో ఉన్న శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉత్సవాలకు వేడుకగా ధ్వజారోహణం నిర్వహించారు. ఆదివారం రాత్రి విఘ్నేశ్వర పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. రాత్రి విఘ్నేశ్వరుడికి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభానికి ముక్కోటి దేవతలను ఆహ్వానించేందుకు సుబ్రమణ్యేశ్వర స్వామివారు మయూర వాహనంపై బయలు దేరి దేవేరులను ఆహ్వానించే విధానాన్ని వేద పండితులు భక్తులకు కళ్లకు కట్టినట్టు వివరించారు. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం వద్ద మయూర ఆగమశాస్త్ర ప్రకారం వేద పండితులు ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆలయంలో స్వామివారికి విశేషాలంకరణ చేసి, పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సీ సాయికుమార్‌రెడ్డి, ఈఓ శశాంక్ పర్యవేక్షించారు. ధ్వజారోహణం రోజున కొడిముద్ద (అన్నం ముద్ద)ను సంతానం లేని దంపతులకు పంపిణీ చేశారు.

నేలతల్లి రుణం తీర్చుకోవాలి



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

పెళ్లకూరు: దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ నేలతల్లి రుణం తీర్చుకునేందుకు కృషి చేయాలని ఎంఈఓ శంకరయ్య అన్నారు. సోమవారం పునబాకలో నాభూమి–నాదేశం కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు, దేశ రక్షణలో రక్తం చిందించిన వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ దేశ భక్తిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో ర్యాలీ చేశారు. హెచ్ఎం శ్రీనివాసులు, పీసీ కమిటీ చైర్మన్ యోగీశ్వరయ్య, అనసూయమ్మ పాల్గొన్నారు.

బెస్ట్ ఆన్‌రైటర్ ప్లేయర్‌గా బాలమురళీకృష్ణ



పురస్కారం అందుకుంటున్న బాలమురళీకృష్ణ

వెంకటగిరిరూరల్: ఆంధ్రప్రదేశ్ స్టేట్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీల్లో వెంకటగిరికి చెందిన చేని బాల మురళీకృష్ణ ఓపెన్ విభాగంలో ప్రతిభ కనబరిచారు. ఈ టోర్నమెంట్ పోటీల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుండి 380 ఓపెన్ చెస్ క్రీడా కారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వెంకటగిరి విజయ్ చెస్ అకాడమీ తరుపు పాల్గొన్న బాల మురళీకృష్ణ ప్రతిభ కనబరిచి బెస్ట్ ఆన్‌రైటర్ ప్లేయర్‌గా నిలిచారు. ఈ మేరకు బాలమురళీని పలువురు అభినందించారు.

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న సీడీపీఓ మహబూబీ

చిల్లకూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్ప వని ఐసీడీఎస్ సీడీపీఓ మహబూబీ హెచ్చరించారు. మండలంలోని చింతవరం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించుకున్నామని, ఇందులో ఎవరికైనా పౌష్టికాహారం అందని వారుంటే వెంటనే వారికి అందించే ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వంకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐఈసీడీఎస్ సూపర్‌వైజర్ శివజ్యోతి పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ఇంటింటా వైద్యం



చిల్లకూరు: దీర్ఘకాలిక రోగికి పరీక్షలు చేస్తున్న సిబ్బంది



చిల్లకూరు: చిన్నారికి వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది



గూడూరు రూరల్: కందలిలో పరీక్షలు చేస్తున్న సిబ్బంది

చిల్లకూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటా పేదలకు వైద్యం అందుతుందని చిల్లకూరు వైద్యాధికారి అరాఫత్ అన్నారు. సోమవారం చిల్లకూరు పీహెచ్‌సీ పరిధిలోని ఓడూరు, తీపనూరు, పారిచెర్లవారిపాళెం గ్రామాల్లో వైద్య సిబ్బంది సుమారు 600 కుటుంబాలను సందర్శించి, వారికి టోకెన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని చిల్లకూరు వైద్యాధికారి అరాఫత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని దీర్ఘకాలిక రోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కలిగిస్తూ ఇంటి చెంతకే వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలోనే మండలాలోని ప్రభుత్వ వైద్యశాలలో పని చేసే వైద్యులు రోగుల వద్దకే వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నారని చెప్పారు. ఇందుకోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టి వైద్య సేవలు అందించేందుకు సిద్ధం అవుతున్నామన్నారు. ఈ క్రమంలోనే వైద్యసిబ్బంది ప్రతి ఒక్కరికి బీపీ, మధుమేహం, రక్త పరీక్షలు చేసి వారికి టోకెన్లు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య పర్యవేక్షకులు రవి, మునిలక్ష్మి, ఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

ముమ్మరంగా సురక్ష

గూడూరురూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారు. మండలంలోని కందలిలో హెల్త్ సూపర్‌వైజర్ అరుణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కల్పన, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై సర్వే

సూళ్లూరుపేట రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమం సూళ్లూరుపేట మండలంలో ముమ్మరంగా జరుగుతుంది. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఉన్న వైద్య సిబ్బందితో పాటు ఏఎన్ఎంలు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. సోమవారం కోటపోలూరు –1, సుగ్గపల్లె, మంగళంపాడు, కోటపోలూరు–2 , మంగానెల్లూరు ప్రాంతాల్లో పరీక్షలు చేసి, యాప్‌లో పేర్లు నమోదు చేశారు. వ్యాధులున్న వ్యక్తులకు వెంటనే టోకన్ అందజేస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్. రమణయ్య తెలిపారు.

చురుగ్గా సర్వే

రాపూరు: మండలంలోని జోరేపల్లె, నాగవారిపల్లె, రాపూరు, పెనుబర్తి తదితర గ్రామాల్లో జనన్న సురక్ష సర్వే ముమ్మరంగా జరుగుతుందని వేపినాపి పీహెచ్‌సీ వైద్యులు అంజలి, సుదర్శనమ్మ తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో వలంటీర్లు, వైద్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, పెద్దలకు పరీక్షలు నిర్వహించి, వ్యాధులున్న వారిని గుర్తించి, వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. ప్రతి ఇంట్లో షుగర్, బీపీ, హిమోగ్లోబిన్, మలేరియా, యూరిన్, డెంగీ, గల్ల పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: జగనన్నఆరోగ్య సురక్ష సర్వే ముమ్మరంగా జరుగుతోంది. మండలంలోని అన్నంరాజుపల్లి, గంగదేవిపల్లి, చాగణం, రామసాగరం, చీకవోలు గ్రామాల్లో సోమవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ జనార్దన్, డాక్టర్ శ్రావణిలు మాట్లాడుతూ సురక్ష రోగుల పాలిట వరమని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఇంటింటిని సందర్శించి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి యాప్‌లో వారి పేర్లు నమోదు చేస్తున్నామన్నారు.



సూళ్లూరుపేట రూరల్: సుగ్గుపల్లెలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



రాపూరు: నాగవారిపల్లెలో పరీక్షలు చేస్తున్న వైద్యులు సుదర్శనమ్మ



సైదాపురం: పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పోలీసుల అదుపులో మహిళ

నాయుడుపేటటౌన్: ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల వద్ద ఉన్న పర్సులు చోరీ చేస్తున్న ఓ మహిళను సోమవారం మహిళా హోంగార్డు అదుపులోకి తీసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులు ఎక్కే సమయంలో ప్రమాణికుల వద్ద నుంచి ఓ మహిళ పర్సులు చోరీ చేసేది. ఈ క్రమంలో సూళ్లూరుపేటకు వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న ఓ వృద్ధురాలి సంచిలో ఉన్న పర్సు చోరీ చేస్తుండగా ఆమె గుర్తించి, కేకలు వేయడంతో బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ హోంగార్డు ఇందిరమ్మ ఆమెను అదుపులోకి తీసుకుంది. నిందితురాలి వద్ద పర్సులు ఉండడంతో ఆమె పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారిస్తున్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంపీపీ, వైస్

దొరవారిసత్రం: మైలాంగం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన శ్రీహరి దంపతులను సోమ వారం స్థానిక పాఠశాలలో ఎంపీపీ సుజాతమ్మ, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం హెచ్ఎం చేసిన సేవల గురించి పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు మునిశేఖర్, కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీఓఏలకు శిక్షణ తరగతులు

దొరవారిసత్రం: ఇందిరా క్రాంతి పథం కార్యాలయంలో సోమవారం వీఓఏలకు విజన్ బిల్డింగ్‌పై ఏపీఏ పద్మావతి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి గ్రామంలోని పొదుపు సంఘాల్లోని ప్రతి మహిళ అన్ని విషయాలను తెలుసుకునేలా చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీఎం తెలిపారు. రాబోయే ఐదేళ్లలో అన్ని రంగాల్లో మహిళలు రాణించాలనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈశిక్షణ తరగతులు మంగళ, బుధ, గురువారాల్లో కూడా జరుగుతాయన్నారు.